472) భవుళి/వరాళి

ప॥ నీమాయ కల్లగాదు నిజము దెలియరాదు। కామించి హరి నీ వొక్కడవే నిజము ॥

చ॥ చచ్చేటి దొకమాయ సరి బుట్టెదొకమాయ। మచ్చుమేపులసిరులు మాయలో మాయ।
వచ్చేటి దొకమాయ వచ్చిపొయ్యే దొకమాయ। కచ్చుపెట్టి హరి నీ వొక్కడివే నిజము ॥

**********************************************************************************************



**********************************************************************************************

చ॥ పొద్దువొడచేది మాయ పొద్దుగుంకే దొకమాయ। నిద్దురయు మేల్కనేది నిండుమాయ।
వొద్దనే సుఖము మాయ వొగి దుఃఖ మొకమాయ। గద్దరి శ్రీహరి నీ వొక్కడవే నిజము ॥

చ॥ కూడేటి దొకమాయ కూడి పాసే దొకమాయ। యేడనేర్చితి శ్రీవేంకటేశుడ నీవు।
వేడుక నీశరణంటి విడిపించు మీమాయ। వోడక వెదకితి నీ వొక్కడవే నిజము ॥